జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం | 3 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8



## హెచ్ఐవి వ్యాధి నివారణకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 02, (ప్రజాజ్యోతి)**

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నివారణకు వైద్య సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. హెచ్ఐవి వచ్చిన వారు క్రమం తప్పకుండా మందులు వాడుతూ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు.సోమవారం ప్రపంచ ఎయిడ్స్

మిగతా 2 లో...



## శుద్ధి తో సరిపుచ్చుతారా..

# అభివృద్ధి చేస్తారా... ?

2 లో..

- ఏండ్లు గడుస్తున్నా ఆదిలోనే నిర్మాణం
- విడుదలైన నిధుల మూటేది...!
- కాంగ్రెస్ హయాంలోనైనా నిర్మాణం పూర్తయ్యేనా..
- అధికారులకు, నేతలకు విన్నవించిన ఫలితం శూన్యం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా పూలే ల స్మారకార్థం హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అన్నీ అడ్డంకులే. ప్రజా జ్యోతి దినపత్రికలో "అంబేద్కర్ భవన నిర్మాణానికి మోక్షమెప్పుడో" అనే శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు ఆ స్థలాన్ని సోమవారం శుభ్రం చేశారు. అయితే శుద్ధిచేసి చేతులు దులుపుకుంటారా.. నిర్మాణం చేపడతారా.. ప్రజలు చర్చించుకుంటున్నారు.

◆ హుజురాబాద్, ప్రజాజ్యోతి

## జగిత్యాల బస్ స్టాండ్..

# దుర్గంధ భరితం

తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

పట్టించుకోని అధికారులు



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 2, ప్రజాజ్యోతి:**

ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న కానీ రూపు రేఖలు మారని జగిత్యాల క్రొత్త బస్సాండ్ అని చెప్పవచ్చు పట్టణంలోని నడి బొడ్డులో గల కొత్త బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యం కొరకు నిర్మించిన మూత్రశాలలో పారిశుధ్యం లోపించి నెల రోజులు అవుతాన్న మూత్రశాలల లోని నీరు బస్ స్టాండ్ లోని రోడ్ మీదికి వచ్చి దుర్గంధ పూరిత వాసనలు వేదజల్లుతున్న కానీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ దుర్గంధం వల్ల ప్రయాణికులు

మిగతా 2 లో...

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు : కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్ క్రైం,డిసెంబర్ 02, ప్రజాజ్యోతి,**

కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.సోమవారం కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోసిపిమాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు.అనుమతులు

మిగతా 2 లో...

## కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత

ఊరి మహాలక్ష్మి ట్రస్టు సేవలు అభినందనీయం

గల్ఫ్ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



2 లో...

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి:

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 02, ప్రజా జ్యోతి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా

మిగతా 2 లో...

## హెచ్ఐవి వ్యాధి నివారణకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంబించారు. ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకట్ రమణ ప్రోగ్రామ్ అధికారులు, నర్సింగ్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్, ఐ.ఎం.ఏ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ ఫిలింభవన్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో హెచ్ఐవి వ్యాధి రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నదని పేర్కొన్నారు. దీనిపై ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని, హెచ్ఐవి వ్యాధి నివారణకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి సోకిన వారు ధైర్యంగా ఉంటూ ఎప్పటికప్పుడు మందులు వాడుతూ ఉండాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఫిలింభవన్‌లో ఎయిడ్స్ నివారణ, కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యలు, వాతావరణ మార్పులపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి అని పేర్కొన్నారు. యువకుల్లో ముఖ్యంగా దీనిపై మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. హెచ్ఐవి వ్యాధి నివారణకు గానూ టీకా తయారు చేసేందుకు పరిశోధనలు జరుగుతున్నాయని, త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా.సుధ మాట్లాడారు. రోజురోజుకు ఎయిడ్స్ కేసులు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. హెచ్ఐవి వ్యాధి నివారణకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.అనంతరం విశిష్ట సేవలందించిన ఐసిటిసి కౌన్సిలర్లకు ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఎయిడ్స్ పై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కాలేజీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి, డా రవీందర్ రెడ్డి గారు, ఎయిడ్స్ ప్రోగ్రామ్ అధికారి సురేందర్ రెడ్డి, పి.ఓ.ఎం. హెచ్.ఎన్ డా సనా జవేరియా, ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్, సెక్రెటరీలు డా. నరేశ్, కిషన్, పలు ఎన్జీవో సంఘాల ప్రతి నిధులు, ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ అధ్యక్షురాలు, కాలేజీల విద్యార్థులు, హెచ్ఐవి ఎయిడ్స్ కౌన్సిలర్స్, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు,అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదని రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# శుద్ధి తో సరిపుచ్చుతారా .. అభివృద్ధి చేస్తారా...?

**హుజురాబాద్, డిసెంబర్ 2, ప్రజాజ్యోతి:**




ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం నేటికీ ఆదిలోనే ఉంది. ప్రజలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు అటు అధికారులకు, ఇటు ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు నిధులు మంజూరు చేసిన నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు. దేశం చూపు పడేలా అత్యంత ఖరీదైన ఉప ఎన్నికలు జరిగిన హుజురాబాద్ ప్రాంతంలో వివిధ కుల సంఘాల భవనాలు నిర్మాణం దాదాపు పూర్తి కావస్తున్న పది సంవత్సరాల క్రితం ప్రారంభమైన అంబేద్కర్, పూలే భవన నిర్మాణం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నిలిచిపోయింది. ఉప ఎన్నిక సమయంలో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించిన నేతలకు అంబేద్కర్ భవన నిర్మాణం కనిపించలేదా అని ఈ ప్రాంత ప్రజలు నేటికీ ప్రశ్నిస్తూనే ఉన్నారు.

**–నిధులు ఉన్న నిర్మాణం సాగడం లేదు**

అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్న చందంగా నిధులు ఉన్నప్పటికీ నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి కోటి రూపాయల నిధులను భవన నిర్మాణం కోసం విడుదల చేసినప్పటికీ ఇరవై ఒక్క లక్ష రూపాయల నిధులను వినియోగించి పనులు చేసిన అనంతరం అనివార్య కారణాలవల్ల సదరు కాంట్రాక్టర్ తాను ఈ నిర్మాణం చేపట్టలేనని కాంట్రాక్టును వదులుకున్నాడు. నాటి నుండి నేటి వరకు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న పనులు జరగడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ విషయంపై దృష్టి సారించి మధ్యలో నిలిచిపోయిన నిర్మాణ పనులను పునరుద్ధరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**– ఏండ్లు గడుస్తున్న పూర్తి కాని నిర్మాణం**

2018లో దళిత సంఘాల పోరాటంతో ప్రస్తుత బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మరో మూడు సార్లు ఈ భవన నిర్మాణానికి నిధులు కేటాయించారు. అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ చొరవతో పనులు ప్రారంభమైనప్పటికీ మధ్యలోనే నిలిచిపోయాయి.



**జిల్లా మంత్రులు స్పందించి నిర్మాణానికి సహకరించాలి**

**– వేల్పుల ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు**

జిల్లా మంత్రులు స్పందించి అంబేద్కర్, పూలే భవన నిర్మాణానికి సహకరించాలి. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదు. ఈ విషయంపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ చొరవచూపి భవన నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలి.



**నియోజకవర్గ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది**

**– తునికి సమ్మయ్య, దళిత సంఘాల నాయకులు**

హుజురాబాద్ బస్టాండ్ కు అతి సమీపంలో అంబేద్కర్, పూలే భవన నిర్మాణం చేపడితే హుజురాబాద్ పట్టణ ప్రజలతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తే పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఉపయోగకరంగా మారుతుంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి భవన నిర్మాణానికి కృషి చేయాలి.

## కాంగ్రెస్ తోనే మహిళా సాధికారత

**చొప్పదండి, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):**

గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామంలో "మా ఊరి మహాలక్ష్మి" ట్రస్టు రేండ్ల శ్రీనివాస్ పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ల పంపిణీ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన తుమ్మల హరెందర్ అనారోగ్యంతో చనిపోగా తన వంతు సహాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మా ఊరి మహాలక్ష్మి ట్రస్ట్ ఫౌండర్ రేండ్ల శ్రీనివాస్ పద్మను ఎమ్మెల్యే అభినందించారు. పదిమంది ఆడపిల్లలకు 5000 చొప్పున డిపాజిట్ చేసిన బాండులను అందజేశారు. మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ తరపున కొండయ్య పల్లె గ్రామంలో పుట్టిన ఆడపిల్లలకు గత ఏడు సంవత్సరాలుగా ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున ఫిక్స్డ్ డిపాజిట్లను చేస్తున్నారు. ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా పదిమంది ఆడపిల్లలకు ఫిక్స్ డిపాజిట్లను అందజేశారు. మహిళ సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే సత్యం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి వంట గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతున్నదన్నారు.గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,వేముల భాస్కర్, జాగిరపు శ్రీనివాస రెడ్డి, సత్తు కనుకయ్య ,దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న,రెండ్ల రాజిరెడ్డి,అట్లా రాజిరెడ్డి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల బస్ స్టాండ్ దుర్గంధ భరితం

(మొదటి పేజీ తరువాయి...)

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక DM ని సంప్రదించగా ఆ బాత్రూంలను ఒక నెల లోపు DEMANETION చెపిస్తాము అని చెప్పడం జరిగింది, బస్టాండ్ ఆవరణలో నోపార్కింగ్ జోన్‌లో ద్విచక్ర వాహనాలు ప్రయాణికులు, ఉద్యోగులు నిలిపి వచ్చే బస్ లకు అంతరాయన్ని కలిగిస్తున్నారు అని ప్రయాణికులు పేర్కొంటున్నారు అలాగే పార్కింగ్ స్టాండ్ లో అరకొర వసతులను కలిపిస్తూ వారి ఇష్టాను సారంగా డబ్బులు





వసూలు చేస్తున్నారు అలాగే ప్రయాణికులు బస్ స్టాండ్ ఔట్ గేట్ వెళ్లే దారిలో రాత్రి వెళ్లలో విదీ దీపాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు అని మా దృష్టికి వస్తే డిపో మేనేజర్ ను సంప్రదించగా దానిని టెండర్ కి పిలిచాము మని పేర్కొన్నారు. ఇట్టి విషయమును DM దృష్టికి రెండు మూడు సార్లు తీసుకెళ్లాని కానీ ఇప్పటి వరకు దానిపై శ్రద్ధ చూపించడం లేదు అని ప్రయాణికులు పేర్కొంటున్నారు.ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే ఇబ్బంది పడేది ప్రయాణికులే కదా దీనిపైనే తక్షణమే అధికారులు స్పందించి బస్ స్టాండ్ లో గల సమస్యలను తీర్చాలని ప్రజలు ప్రయాణికులు వేడుకుంటున్నారు,

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

(మొదటి పేజీ తరువాయి...)

కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత (రెవెన్యూ) అదనపు కలెక్టర్ (ఏసిఎల్బి) గౌతమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబంధిత శాఖల అదికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీ దారునికి తెలియజేయాలని అన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్ లత రెవెన్యూ, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి , జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు , మధు సుధన్, ఎన్. శ్రీనివాస్, జివాకర్ , కలెక్టరేట్ ఏ.ఓ.హన్మంతరావు, డిఆర్డిఏ రఘు వరణ్ వివిధ సంబందిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్దాం

**చొప్పదండి నియోజకవర్గం నుండి పెద్దపల్లికి దండుగా తరలిరావాలి**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలే మన నినాదం**

**గ్రామస్థాయి నుండి ప్రతీ కార్యకర్త బాధ్యతతో తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):** గంగాధర మండలం మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సోమవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 4వ తేదీన నిర్వహిస్తున్న సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ ఆశాదీపం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే నిదానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయడంకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కార్మికుల సొంతింటికల, ఆదాయపు పన్ను రద్దు చేయిస్తాం

**గుర్తింపు సంఘం పూర్తి విఫలం**

**రేపటి యువ వికాసం సభను విజయవంతం చేయాలి**

**ఐఎన్టియూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**



**గోదావరిఖని, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి)** సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఆదాయపు పన్ను రద్దు చేయిస్తామని ఐఎన్టియుసి సెక్రటరీ, కనీస వేతన సలహా మండలి రాష్ట్ర చైర్మన్, జనరల్ జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు. సోమవారం సింగరేణి ఆర్ జీవన్ జీడికె 11 ఇంక్లైన్ లో గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా సింగరేణి లో అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదక, లాభాలు గడించిందని, ప్రభుత్వం కూడా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు, రామగుండంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు, ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, రూ. కోటి ప్రమాద భీమా, స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ రూ. 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల నుండి రూ. 5వేలు ఇప్పించామని, భవిష్యత్ లో కూడా రామగుండం లో 1000 క్వార్టర్లు తో గేటెడ్ కమ్యూనిటీని తరహా నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. గుర్తింపు సంఘం గా ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఒకప్పుడు పోరాటాలు చేసే నాయకులు ఉంటే ఇప్పుడు పైరవీల కోసం ఆరాటే పడే నాయకులే ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇటీవలే జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఒక్క డిమాండ్ కూడా అగ్రిమెంట్ చేయకుండా సూచన ప్రాయంగా అంగీకరించడం ఇందుకు నిదర్శనమన్నారు. 11 ఇంక్లైన్ వెల్ఫేర్ ఆఫీసర్ కార్మికులకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షత న జరిగిన ఈ సమావేశం లో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీలు వంగ లక్ష్మీపతి గౌడ్, వికాస్ కుమార్, జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, నాయకులు లింగస్వామి, జాయింట్ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, బత్తుల పోచయ్య, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ పోతరబోయిన సమ్మయ్య యాదవ్, సెంట్రల్ సెక్రటరీలు మోసిన్, పుట్ట రమేష్, మంద రమేష్, బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, పిట్ సెక్రటరీ గాదె సంపత్, అల్లావుద్దీన్, తాటి రాజయ్య, సంపత్, రామస్వా, కుమారస్వామి, హేమంత్, రాకేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు శ్రీపతి రెడ్డి మృతి బాధాకరం

**★ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి శ్రీపతి రెడ్డి కృషి మరువలేనిది...**

**★ శ్రీపతి రెడ్డి మృతదేహం వద్ద ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు..**



**చిగురుమామిడి డిసెంబర్ 02: (ప్రజాజ్యోతి)** భారత రాష్ట్ర సమితి నాయకుడు, తాజా మాజీ వార్డు సభ్యుడు కూతురు శ్రీపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని, పార్టీ అభివృద్ధి కోసం గ్రామంలో ఎంతో కృషి చేశారని, వారి సేవలు మరువలేనివని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డు సభ్యుడు, బిఆర్ఎస్ నాయకుడు కూతురు శ్రీపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా వారి మృతదేహంపై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీపతి రెడ్డి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను తెలుసుకొని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ మక్బూల్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమన్ల సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయిని మనోజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, నాయకులు కూతురు శరబందన్ రెడ్డి, దొనపాటి కృష్ణారెడ్డి, కూతురు రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో డిసెంబర్ 3న అర్బన్ డే

**చొప్పదండి, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 3న అర్బన్ డే నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ కే.నాగరాజు తెలిపారు. చెత్తకుప్పలు శుభ్రం చేయడం, మున్సిపల్ ఆఫీసు నుండి మహాత్మాగాంధీ విగ్రహం వరకు 2కె ఎంరన్, ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ, పారిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహణ, ఉత్తమ పారిశుద్ధ కార్మికులకు అవార్డులు, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు అందరూ హాజరుకావాలని కోరారు.

# 13 వార్డులో వాటర్ ట్యాంక్ కింద ఉన్న టేకు చెట్లను తొలగించాలి



**చొప్పదండి, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మునిసిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గల మంచినీటి వాటర్ ట్యాంక్ కింద ఉన్న టేకు చెట్లు తొలగించాలని జిట్ట కుమార్ ప్రజావాణి లో జిల్లా అడిషనల్ కలెక్టరు లక్ష్మీ కిరణ్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. గత 25 సంవత్సరాల కిందట గ్రామపంచాయతీ కాలంలో వాటర్ ట్యాంక్ కింద టేకు చెట్టు పెట్టారని, అవి ఇప్పుడు ఏపుగా పెరిగి చుట్టూ ఉన్న ఇండ్లలోకి మండలు చేరి ఆకులు, కాయలు రాలుతున్నాయి. అలాగే టేకు చెట్ల కొమ్మలపై కాకులు నివాసం ఏర్పరచుకొని ఇంట్లో కుండలలో, డబ్బులలో, ట్యాంకులలో నిలువ ఉంచుకున్న నీటిలో కాకులు రెట్టలు వేస్తున్నాయి. అలాగే చెట్ల పై కోతులు గుంపులు గుంపులుగా చేరి ఇండ్లలో పప్పు ధాన్యాలు, వంట సామాగ్రి నీ చిందరవందనం చేస్తున్నాయి. వాటిని కొట్టడానికి ప్రయత్నిస్తే కరవడానికి పైకి వస్తున్నాయని తెలిపారు. కాగా వాటర్ ట్యాంక్ నిర్మించి 40 సంవత్సరాలు అవుతోందని, ఈ చెట్ల కొమ్మల వల్ల ట్యాంకు చుట్టూ పగుళ్లు ఏర్పడి వాటర్ కారుతున్నదని ఇలాగే ఉంటే వాటర్ ట్యాంక్ కూలె ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏమైనా జరిగితే చుట్టూ పరిసర ఇళ్లపై పడితే భారీ ఆస్తి నష్ట జరిగేలా ఉందని పేర్కొన్నారు.

# చొప్పదండి మండలంలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలు



**చొప్పదండి, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):** పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, కోరుట్ల పశువైద్యశాల, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి తెలిపారు. జాతీయ సేవా పథకం లో భాగంగా డిసెంబర్ 4వ తేదీన గుమ్లాపూర్, రాగంపేట, సాంబయ్య పల్లి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. నిపుణులైన అధ్యాపక బృందం, పశు వైద్యులు వస్తున్న దృశ్య పశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జబ్బుపడిన పశువులకు చికిత్స, పశువులలో గర్భకోశ వ్యాధులు నిర్ధారణ-చికిత్స, చూడి పశువుల నిర్ధారణ పరీక్షలు, వివిధ రకాల శస్త్ర చికిత్సలు, నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలతో పాటు పశు పోషణ, సంరక్షణ పై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

# గణిత ప్రతిభ పాటవ పోటీల్లో ఆవునూరి బిందు రెండవ స్థానం



**సుల్తానాబాద్, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి):** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలుగు, గణిత పాటవా పోటీలను నిర్వహించగా, మండలంలోని రాముని పల్లి గ్రామానికి చెందిన ఆవునూరి బిందు మండలంలో రెండవ స్థానంలో రాణించింది. ఈ సందర్భంగా ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య మెరిట్ సర్టిఫికెట్ను ప్రధానం చేశారు.

# టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజాజ్యోతి)*



వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి నీట్ లో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు నియోజకవర్గాల పర్యటించిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా ఆల్ ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. అలాగే కరీంనగర్ చెందిన యువత కోసం టెట్ అభ్యర్థులకు ఉపయోగపడేలా వీఎన్నార్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో తరగతులు ఉంటాయన్నారు. ఎందుకోసం అభ్యర్థులు డిసెంబర్ 3,4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఎందుకోసం హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీ తో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఎందుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు తరగతులు ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్రం లో కొనసాగుతున్న నిర్బంధ పాలన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



*గోదావరిఖని, డిసెంబర్ 2(ప్రజాజ్యోతి)*

తెలంగాణ రాష్ట్రం లో నిర్బంధ పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురుకుల బాట కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా గోదావరిఖని మైనార్టీ హాస్టల్ పాఠశాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల విద్యార్థులకు సరైనా వసతులు, భోజనం అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల తమ పార్టీ దృష్టికి తీసుకెళ్లారని, ఈ క్రమంలో కేటిఆర్ గురుకుల బాటకు పిలుపునిచారని, గురకులాల్లో విద్యార్థులు పరిస్థితి వారి స్దితిగతులని తెలుసుకునేందుకు వస్తే పాఠశాల అధికారులు అనుమతులు లేవంటూ మాట్లాడుతున్నారని మండి పడ్డారు. ఇది దుర్మార్గపు పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 48 మంది గురుకుల విద్యార్థులు మృతి చెందారని గుర్తు చేశారు. గురుకుల పాఠశాలల్లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా పూర్తి భాద్యత పాలకులు, ప్రిన్సిపల్ వహించాలని లేని పక్షంలో నిర్బంధ పాలనకు ప్రజలనుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కల్వచర్ల కృష్ణ వేణీ, నాయకులు అచ్చే వేణు, ఎన్.మారుతి, చుక్క శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, బోడ్డు రవీందర్, జడ్సన్, ఇరుగురాళ్ల శ్రావణ్, కిరణ్ జీ, రామారాజు, ఆవునూరి వెంకటేష్ చింటూ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వినతి

*హుజురాబాద్, డిసెంబర్ 2, ప్రజా జ్యోతి:*

ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను కాపాడాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ ఇరిగేషన్ (ప్రాజెక్టులు) హైదరాబాద్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున సైదాపూర్ రోడ్డులో గల ఎస్సారెస్పీ ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ఎస్సారెస్పీ డివిజన్ (1) పరిధిలో గల ప్రభుత్వ భూమి ఎడమ, కుడి కాలువకు ఇరువైపులా భూములు కబ్జా చేసి యదేచ్ఛగా మున్సిపల్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని ఇదంతా జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ విషయంపై హుజురాబాద్ ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్ లకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎస్సారెస్పీ ఎడమ, కుడి వైపుల కొన్ని ఎకరాలు అక్రమించుకున్నారని అట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకొని ఆయన కోరారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు. భూ ఆక్రమణలపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తానని హెచ్చరించారు.

## దివ్యాంగులకు ప్రజావాణి ప్రారంభం



*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 02, ప్రజాజ్యోతి)*

దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రారంభించినట్లు ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి కే.సబితా కుమారి తెలిపారు. జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఒకటి నుండి రెండు గంటల వరకు దివ్యాంగులకు ప్రజావాణి నిర్వహిస్తామని అన్నారు. మొదటివారం 4 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. త్వరలోనే వీటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఏవో సుధాకర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రైస్ మిల్లు మహిళా కార్మికుల కూలి రేట్లు పెంచాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.

*సుల్తానాబాద్, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)*



సుల్తానాబాద్ రైస్ మిల్ మహిళా కార్మికుల జనరల్ బాడీ సమావేశం శాస్త్రి నగర్ లోని హనుమాన్ గుడి వద్ద సోమవారం తాండ్ర అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుల్తానాబాద్ రైస్ మిల్లల్లో పనిచేస్తున్న మహిళా కార్మికుల కూలి రేట్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు, గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన వేతన ఒప్పందం నేటికీ అమలు అవుతుందని, రెండు సంవత్సరాలకోసారి పెంచవలసిన వేతనం గత సంవత్సర కాలంగా పెంచకుండా పెండింగ్లో పెట్టారని, నేడు పెరిగిన నిత్యవసర వస్తువుల, సరుకుల ధరల మూలంగా మహిళా కార్మికుల పై మార్కెట్లో ఉన్న ధరల భారం తీవ్రంగా ఉందని, అవసరాలు తీరడం లేదని, అందుకే రైస్ మిల్లు యజమానులు వెంటనే రైస్ మిల్ మహిళా కార్మికుల కూలి రేట్లు పెంచాలని, తద్వారా మహిళ కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ యజమానులు కూలి రేట్ల పెంపు పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఐక్యంగా పోరాడటానికి మహిళా కార్మికులందరూ సిద్ధం కావాలని తెలిపారు. అనంతరం రైస్ మిల్లు మహిళా కార్మికుల నూతన కమిటీని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా తాండ్ర అంజయ్య. అధ్యక్షురాలుగా: గున్నాల అన్నపూర్ణ. ప్రధాన కార్యదర్శిగా: తుడి చర్ల సలోని. కోశాధికారిగా: కల్వల శోభ. వర్కింగ్ ప్రెసిడెంట్: ధోని రమ. కార్యవర్గ సభ్యులుగా విజయ. గుజేటి లక్ష్మి.. అంబాల పద్మ. ఉపాధ్యక్షులుగా: న్యాతరి లక్ష్మి. ఇరికిల వెంకటమ్మ. జనగారి ఈశ్వరి. మంతిని సుధా. సులోచన. సరోజన. భూమక్క ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు మహిళా కార్మికులు ఐలమ్మ. లతా. భాగ్య. సునీత. కళ్యాణి. లావణ్య. విజయ. సుభద్ర. ఛాయా. మంజుల. పద్మ మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర పోటీలు నిర్వహణ

## రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశాంసా పత్రాలు అందజేత..

*ముత్తారం, డిసెంబర్ 03(ప్రజా జ్యోతి)*



మండల కేంద్రంలోని, మండల విద్యావనరుల కేంద్రంలో శ్రీనివాస రామానుజన్ జయంతినీ పురస్కరించుకుని తెలంగాణ గణిత ఫోరం టీఎంఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులకు గణిత శాస్త్ర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి స్థానంలో మల్యాల ఇంద్రరాణి జడ్పీ హెచ్ఎస్ ముత్తారం, రెండవ స్థానంలో నక్షత్ర జడ్పి హెచ్ఎస్ ముత్తారం, మూడో స్థానంలో యశ్వంత్ జడ్పి హెచ్ఎస్ ఖమ్మంపల్లి గెలుపొందారు. అదేవిధంగా సొసైటీ పాఠశాలకు సంబంధించి మొదటి స్థానంలో అక్షయ మోడల్ స్కూల్, రెండవ స్థానంలో సాయికీర్తన కేజీబీవీ, మూడవ స్థానంలో సహస్ర కేజీబీవీ గెలుపొందారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఏంఈఓ ఓదెలు ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ ముత్తారం మండల అధ్యక్షులు నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## – బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు

*హుజురాబాద్, డిసెంబర్ 2, ప్రజా జ్యోతి:*

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ఆరోపించారు. సోమవారం కమలాపూర్ నుండి హుజురాబాద్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వమే కానీ చేతల్లో శూన్యమని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, కౌన్సిలర్ వెంకటరెడ్డి, నాయకులు నల్ల సుమన్ అశోక్ రెడ్డి, తుమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారు

**దీక్షా దివస్ మీటింగు జరుపుకోవడానికి కూడా బిఆర్ఎస్ పార్టీ అవినీతి సొమ్ము**

**రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**బిజెపి హామీలను తుంగలో తొక్కి**

**మాటనిలబెట్టుకుంటున్న కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉంది**

**ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం**

**పలు కూడళ్ళలో ప్రజాపాలన విజయోత్సవాలకు హాజరైన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 02, (ప్రజాజ్యోతి)*




ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట మహాత్మా జ్యోతిబాపూలే చౌరస్తా వద్ద, నాకా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై.. కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి స్థానికులు లబ్దిదారులతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నుండి విముక్తి లభించి ప్రజా పాలన వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా, కులగణన సక్రమం గా జరుగుతుందా అని ప్రజలను తా ము అడిగితే.. సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్రప్రభుత్వసంక్షేమపథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని, ఆనందంగా చెప్పడంపై రాష్ట్రప్రభుత్వచిత్తశుద్ధికినిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు.నగరవ్యాప్తంగా కలియతిరిగి ప్రజలను కలుస్తూ..వారికి అందుతున్నసంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సంబరాలను నిర్వహిస్తామన్నారు. తాము వెళ్లిన చోటల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలు పాల్గొంటున్నారని, ప్రభుత్వసంక్షేమ పథకాలు తమకు బేషుగ్గా అందుతున్నాయని, ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.

ఈకార్యక్రమాలలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ ల బాధ్యులు అస్తపురం రమేష్, మల్లికార్జున్, తిరుమల,రజిత రెడ్డి, కమ్రొద్దిన్, షేక్ శేహెన్న,సిరాజొద్దిన్,బషీర్,మహమ్మద్ భారీ, షబానా మహమ్మద్, నదిం,జాఫర్ , ఇమామ్, స్వప్న,గన్ను మహేందర్ రెడ్డి,కిరణ్ రెడ్డి,వాడే వెంకట్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రైవేటు, ప్రభుత్వ సమన్వయంతో విద్యార్థులకు కోచింగ్

**కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 02, (ప్రజాజ్యోతి)*




ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల యజమానులతో ఒప్పందం కుదుర్చుకున్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేందుకు గాను ప్రైవేటు పాఠశాల యజమానులు చేయూతనివ్వాలని వారిని గతంలో కోరడం జరిగిందని తెలిపారు. ఇందుకు పలు ప్రైవేట్ సంస్థల యజమానులు ముందుకు వచ్చి ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెడ్ ఎడ్ కోచింగ్ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. అల్ఫోర్స్, సెయింట్ జార్జ్, వివేకానంద,సాధన,నందిని వంటి విద్యాసంస్థలు ఐఐటి, ఒలంపియాడ్, బాస్కెట్ బాల్, మోరల్ ఎడ్యుకేషన్ టిఎస్ఆర్ జె సి వంటి వివిధ పోటీలకు ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఎం. ఓ.యు ప్రకారం వారికి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులను వివిధ రంగాల్లో ముందుకు తీసుకెళతామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక మంచి మార్గాన్ని చూపాలని సూచించారు.ఏ పాఠశాలలో చదివినా పిల్లలంతా ఒకటేనని, వారి మధ్య ఐక్యతను పెంపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలంలోని జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టెడ్ ఎడ్ కోచింగ్ అందించేందుకు అనుమతి రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రైవేటు పాఠశాలల చైర్మన్లు పాల్గొన్నారు.

# మాకు సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వండి

**ముఖ్యమంత్రైనా స్పందించాలి**

**సింగరేణి మారుపేరు డిపెండెంట్ బాధితులు**

*గోదావరిఖని, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి)*

సింగరేణి లో మారు వల్ల ఉద్యోగాలు రాని తమకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని పలువురు మారుపేర్ల బాధితులు డిమాండ్ చేశారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మారుపేర్ల బాధితులు నక్క శ్రావణ్ మాట్లాడారు.40 ఏళ్ల క్రితం తమ తండ్రులు చదువు లేకపోవడం వల్ల అప్పుడు సింగరేణిలో పని చేసిన అధికారుల ప్రోద్బలంతోనే ఉద్యోగాల్లో చేరారని,తమలో చాలా మంది డిపెండెంట్ లు కూడా ఉన్నత చదువులు చదువుకున్నారని సర్టిఫికెట్ లో మరో పేరు ఉండటంవల్ల డిపెండెంట్ ఉద్యోగాలు యాజమాన్యం ఇవ్వడంలేదని, ప్రస్తుతం పనిచేస్తున్న కొందరు అధికారులు సలహా మేరకు తాము సింగరేణిలో ఉన్న పేరుతోనే ఓపెన్ టెన్త్ చదివామని,ఇపుడు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటే అధికారులే విజిలెన్స్ కు అప్పగించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.40 ఏళ్లుగా లేని మారు పేర్ల సమస్యను ఇప్పుడు యాజమాన్యం తెరపైకి తీసుక వచ్చి ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇదే సాకుతో తండ్రులకు రావాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.విజిలెన్స్ అధికారులు తమ ఇళ్లకు వచ్చి దొంగ పేర్లతో ఉంటున్నారని తమపై కేసులు పెడతామని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో టీబిజికేస్ నాయకులు మాయమాటలు చెప్పి తమను మోసం చేశారని,నాయకుల కారణంగానే తమకు ఉద్యోగాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత చదువులు చదువుకొని కూడా తాము చిన్నచితక పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని,ఇప్పటికైనా పెద్దపల్లి పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి చొరవ తీసుకొని తమకు అనుకూలంగా ఒక ప్రకటన చేయాలని,ప్రజాప్రతినిధులు,కార్మిక సంఘాల నాయకులు గాని యాజమాన్యం గాని స్పందించి తమకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యమని తేల్చి చెప్పారు




## యాసంగి పంటకు గుండారం ప్రాజెక్టు ద్వారా మండల రైతులకు సాగునీరు అందించాలి

**మాజీ ఎంపీపీ అత్తె చంద్ర మొగిలి..**

*ముత్తారం డిసెంబర్, 03 (ప్రజా జ్యోతి)*



యాసంగి పంటకు సాగు నీరు అందించాలని ముత్తారం మాజీ యంపి పి అత్తె చంద్రమౌళి ప్రకటన ద్వారా కోరారు. అయన మాట్లడుతు ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజెక్ట్ నుండి గుండారం రిజర్వయర్ ద్వార మండలనికి శుక్రవారం పేట్ చింతల చేరువు లోకి సాగు నీరు విడుదల చేసి చివరి ఆయకట్టు అడవి శ్రీరాంపూర్ వరకు నీరు విడుదల చేయడం వల్ల చేరువులు కుంట లు నిండి రైతులు యాసంగి పంటకు నారు మడులు సాగు చేసుకుంటారని ఇప్పటికే రైతులు యాసంగి పంటకు సాగు నీరు విడుదల చేస్తారో లేదో అనే సందిగ్దం లో ఉన్నారని ప్రబుత్వం వేంటనే యాసంగి పంటకు సాగు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 02, (ప్రజాజ్యోతి)*

మహిళలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి కే సబితాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని పురాతన పాఠశాల నుండి కలెక్టరేట్ వరకు ఉదయం 9 గంటలకు దివ్యాంగులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున దివ్యాంగులు హాజరు కావాలని కోరారు. ర్యాలీ అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

## పాన్ సీడ్ కంపెనీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ల్యాబ్ కు విరాళం..



*ముత్తారం డిసెంబర్, 03 (ప్రజా జ్యోతి)*

సైన్స్ ల్యాబ్ ఏర్పాటు కొరకు పాన్ సీడ్స్ ఫౌండేషన్, కొలకత్తా సంబంధించిన వారు జడ్.పి.హెచ్.ఎస్ అడవి శ్రీరాంపూర్ పాఠశాల లో సైన్స్ ల్యాబ్ లేకపోవడం వలన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి ప్రధానోపాధ్యాయులు ఇరుగురాల ఓదెలు పాన్ సీడ్స్ ఫౌండేషన్,కొలకతా వారికి వివరించగా వెంటనే స్పందించి రూపాయలు 150000/- విరాళాన్ని అందించడం జరిగిందనీ ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుగురాల ఓదెలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్, చిగురు స్రవంతి, పాన్ సీడ్స్ ఫౌండేషన్ ప్రతినిధి తరుణ్ రెడ్డి ,పాన్ సీడ్స్ ఆర్గనైజర్ శంకర్, చిగురు విద్యాసాగర్, ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, నర్సింహారెడ్డి, సునీత, సతీష్ కుమార్,విజయ్ కుమార్,ఉషారాణి, శంకర్, రుబీనా మరియు రమేష్ పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ



*రామగిరి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి):*

రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామంలో గల కేజీబీవీ పాఠశాల వసతి గృహాన్ని ఎంపీడీవో శైలజా రాణి, మండల వైద్యాధికారి ప్రవీణ్ తో కలిసి సోమవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వసతి గృహాల్లోని సమస్యలు, చేపట్టాల్సిన పనులు, కావాల్సిన సామగ్రి తదితర వివరాలను తెలుసుకొన్నారు. వాటి నివేదికలను ఉన్న తాధికారు లకు పంపుతామని తెలిపారు. విద్యార్థినులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ మంజుల, పంచాయితీ కార్యాదర్శి ప్రేమలత పాల్గొన్నారు.

## యువశక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మాజీ జడ్పీటీసీ చొప్పరి సధానందం**

**ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ..**



*ముత్తారం డిసెంబర్, 03 (ప్రజా జ్యోతి )*

పెద్దపల్లి జిల్లాకేంద్రంలో నిర్వహించబోయే యువశక్తి గళం బహిరంగ సభకు మండలం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ లు మాట్లాడుతూ ఈ నెల 4 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు యువశక్తి గళానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,ముత్తారం పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్,బీసీ సెల్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు కుమారస్వామి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్,మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ,పులిపాక నాగేష్, వేల్పూరి సంపత్ రావు,వకులారాణి శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన విజయోత్సవాలు

**కలెక్టర్ బి సత్య ప్రసాద్**




*జగిత్యాలబ్యూరో, డిసెంబర్ 02 ప్రజా జ్యోతి:*

రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవా రం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల పట్టణంలోని ఎస్వీఎల్ఆర్ గార్డెన్ లో ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం 6.00గంటలకు సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజల గారి కళా బృందంచే జయ జయహే ప్రజాపాలన పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సాధించిన విజయాలను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు. అధిక సంఖ్యలో నగరప్రజలు, ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అట్టి ప్రకటనలో కోరారు.

# మైత్రి ట్రాన్స్ క్లినిక్ ని వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**జిల్లాలో వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి**

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 02, (ప్రజాజ్యోతి )*



కరీంనగర్ ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్ ని ట్రాన్స్ జెండర్లు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను, ప్రభుత్వ పారామెడికల్ నర్సింగ్ కళాశాలలను సోమవారం ప్రారంభించారు. కరీంనగర్ జిల్లాలోని కొత్తపెల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నర్సింగ్ కళాశాలను, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా నుండి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఉద్దేశించి మాట్లాడారు.ట్రాన్స్ జెండర్ లకోసం ఏర్పాటు చేసిన మైత్రి క్లినిక్ లో ట్రాన్స్ జెండర్లు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఆర్ఎం ఓ నవీన, సఖి అడ్మిన్ లక్ష్మి పాల్గొన్నారు.

# అంచలంచెలుగా ఎదిగిన చందా...

**–తాజాగా సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక..**

**నిబద్ధతతో ఎదిగిన ఆర్యవైశ్య నేత..**

*సైదాపూర్ డిసెంబర్ 02: (ప్రజాజ్యోతి )*



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన చందా శ్రీనివాస్ వైశ్య కుటుంబం నుంచి ప్రజాసేవలో నిబద్ధతతో అంచలంచెలుగా ఎదిగారు.వివిధ పదవుల్లో పనిచేసిన ఆయన ఆర్యవైశ్య కులానికి, సైదాపూర్ గ్రామ ప్రజలకు సేవలు చేసిన నేతగా గుర్తింపు పొందారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన చిరు వ్యాపారి కుటుంబానికి చెందిన చందా నందయ్య– భూలక్ష్మి దంపతులకు చందా శ్రీనివాస్ జన్మించారు. అట్టడుగు స్థాయి నుంచి తన చతురతతో,మేధాశక్తితో అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. సైదాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా 1995నుంచి 2023వరకు 29సంవత్సరాల పాటు పనిచేశారు.ఈ క్రమంలో ఆర్యవైశ్యుల కులానికి, వ్యాపారులకు ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ ముందు నడిచి వారి మన్ననలు పొందారు. 2019నుంచి 2024వరకు సైదాపూర్ సర్పంచిగా,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షునిగా పనిచేశారు.ఈ క్రమంలో గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపించి గ్రామ ప్రజల మన్ననలు పొందారు. సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షునిగా మండలంలోని గ్రామాల్లోని నెలకొన్న పలు సమస్యల పరిష్కారంలో పాలుపంచుకున్నారు.ఈ క్రమంలో గతంలో 40ఏళ్లుగా ఆర్యవైశ్య కుటుంబాలకు, ప్రజలకు సేవలు అందించడాన్ని గుర్తించిన సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ తనని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు.చందా శ్రీనివాస్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం పట్ల అటు హుస్నాబాద్ పట్టణంతో పాటు జిల్లా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, తను పుట్టి పెరిగిన గ్రామమైన సైదాపూర్ గ్రామంలో ప్రజలు, మండలంలోని పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా చందా శ్రీనివాస్ మాట్లాడుతూ... తన సేవలను గుర్తించి సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి కొండ మల్లికార్జున్, కార్యదర్శి గంప శ్రీనివాస్,నాయకులు అయిత రత్నాకర్ల కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు వెన్నంటే నిలిచిన హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ నాయకులకు రుణపడి ఉంటానని తెలిపారు. తన మీద నమ్మకంతో ఈ పదవిని అందించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు తన వంతు సేవలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ఐదేళ్లలో 7 బొగ్గు గనులను ఏర్పాటు చేస్తాం

**కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతాం**

**ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ ప్రసాద్**

*గోదావరిఖని, డిసెంబర్ 2 (ప్రజాజ్యోతి )*




కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో సింగరేణిలో నూతనంగా ఏడు బొగ్గు బావులను ఏర్పాటు చేస్తామని ఐఎన్టియుసి జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తుందని, ఏడాది కాలంలో ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పరిపాలన సాగిస్తుందన్నారు.6గ్యారెంటీల హామీలను నెరవేర్చిందన్నారు.ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన లక్షల కోట్లతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టులోని ఒక చుక్క నీటిని కూడా వినియోగించకుండా అత్యధిక పంటలు పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5వేల లాభాల వాటాను ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదని,అందువల్లనే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు.వివిధ విద్యుత్ రంగ సంస్థల నుంచి సింగరేణికి రావలసిన బకాయిలలో రూ.10వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని జనక్ ప్రసాద్ గుర్తు చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు నరసింహారెడ్డి,ధర్మపురి,లక్ష్మీపతి గౌడ్,సదానందం, వడ్డేపల్లి దాస్,గడ్డం వెంకటేశ్వర్లు,మండ రమేష్,వికాస్ పుట్ట రమేష్ పాల్గొన్నారు.


## చేప పిల్లల పంపిని లో అవకతవకలు

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు**

*జగిత్యాల డిసెంబర్ 02 ప్రజా జ్యోతి:*

జగిత్యాల జిల్లాలో చేప పిల్లల పంపిణీ అస్త వ్యస్తంగా మారి చెరువులు కుంటలలో నాసిరకం చేప పిల్లలు వేస్తుండగా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు మత్స్య కారులు ఆరోపిస్తున్నారు అధికారుల పర్యవేక్షణ లో చేప పిల్లల పంపిణీ జరగాలి కానీ అందుకు సీడ్ నాణ్యత ఆరోగ్య పరిస్థితి ని మత్స్య శాఖ అధికారులు పరీక్షించి పంపిణీ చేయాలి .రెండు సైజ్ లో ఉన్న మూడు నుంచి నాలుగు రకాల చాప పిల్లలను చెరువులు కుంటలలో వదలాలిసి ఉంటుంది కానీ సదరు కాంట్రాక్టర్ కేవలం ఒకే రకం చాప పిల్లలని తక్కువ నాణ్యత ఉన్న వాటిని పోయడం జరుగుతుంది . కేవలం పెద్ద సైజ్ చాప పిల్లలు 3 నుండి 3.5 అంగుళాలు సైజ్ చిన్నరకం చేపలు 1.5 అంగుళం సైజ్ ఉండాలి . కానీ కాంట్రాక్టర్ ఒకరకమైన చేపలు అలాగే నాసిరకం పోయాడం జరుగుతున్నది.గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవస్త్రం పంపిణీ చేసిన చాప పిల్లలు సగమే ఆ సగంలో కూడా సగానికి పైగా చేపపిల్లలు చేతికి వచ్చేలా లేవని మత్స్య కారులు వాపోతున్నారు ఇక మీదట అయిన అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గంగపుత్రులు వేడుకుంటున్నారు







# సైన్స్ అభివృద్ధి చెందితే మూఢనమ్మకాలు తొలగిపోతాయి

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 02,,ప్రజాజ్యోతి,**

సైన్స్ అభివృద్ధి చెందితే మూఢనమ్మకాలు తొలగిపోతాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, స్థానికకొత్తపల్లిలోని సెంట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30 నుండి నిర్వహిస్తున్న 52వ బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో మన వేదాలోనే శాస్త్రీయ జ్ఞానం ఉంది. ఆనాడు శస్త్ర చికిత్సలో సుశ్రుతుడు ప్రపంచంలోనే మొదటి వాడని అక్కడి నుండి సైన్స్ అనేది క్రమేణా రోజురోజుకు దశలవారీగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు,నిప్పులు కనుగొన్న హోమో సెఫియన్స్ నుంచి ఈరోజు కృత్రిమ మేధస్సు ద్వారా మరమనుషులను తయారు చేస్తూ సైన్స్ అనేది దినదినం అభివృద్ధి చెందుతుందని ఇంకా అడ్వాన్స్ గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలోకి పరుగులు తీస్తున్నామని పేర్కొన్నారు, మనం ఈ దేశంలో మొట్టమొదటిసారిగా 1975 వ సంవత్సరంలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని మొట్టమొదటిసారిగా ప్రయోగించి ఈరోజు చంద్రయాన్ 1,2,3 దాకా పంపుచున్నామని ఇది మన దేశ ఔన్నత్యమని, ప్రపంచం అజ్ఞానంలో మగ్గినప్పుడు భారతదేశం ప్రపంచానికి వెలుగులు నింపిందని, వేల సంవత్సరాల క్రితమే భారతదేశం శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళుతుందని కొత్త కొత్త ఆవిష్కరణలన్నింటికీ మూలం భారతదేశమేనని తెలిపారు.ప్రతి ఇల్లు ప్రతి కుటుంబం శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని తెలిపారు.జిల్లా అదనపు పాలనాధికారి ప్రఫుల్దేశాయ్, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూవిద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబించుకొని నూతన ఆవిష్కరణల వైపు వాళ్ళ మేధస్సును వినియోగించాలని ,సైన్స్ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.సాంప్రదాయ శాస్త్రీయ విజ్ఞానం నుండి ఆధునిక శాస్త్రీయ విజ్ఞానం వైపు మన ఆలోచనలు సాగాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు తెలిపారు,తదనంతరం ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ ఫాతిమ రెడ్డి , ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్,ఐ.ఏ.ఎస్., జిల్లా విద్యాధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్ధన్ రావు,జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి,డి.సి.ఇ.బి సెక్రటరీ మారం స్వదేశీ కుమార్,మహ్మద్అజీం ,భగవంతయ్య,ఏనుగు ప్రభాకర్ రావు , మిల్కూరీ శ్రీనివాస్, గాజుల రవీందర్,నంది శ్రీనివాస్, కె.ఎస్. అనంతాచార్య తదితరులు పాల్గొన్నారు.






# మిలియనీర్ పురస్కారం అందుకున్న కల్వచర్ల ఆదర్శ రైతు



**రామగిరి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి):**

ఆదర్శ రైతుగా గుర్తింపబడి నేడు ఢిల్లీలోని పూసాలో జరిగిన కిసాన్ మేళాలో మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన వేముల వెంకటేశ్వర్లు మిలియనీర్ పురస్కారన్ని అందుకున్నారు. మన రాష్ట్రం నుండి ఎన్నికైనా 12 మందిలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ రైతు వేముల వెంకటేశ్వర్లు మిలియనీర్ పురస్కారం అవార్డు అందుకున్నారు. జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, జాతీయ వ్యవసాయ మాసపత్రిక కృషి జాగరణ సంయుక్తంగా ప్రధానం చేసే మిలినీర్ పురస్కారాలకు మన తెలంగాణ రాష్ట్రం 12 మందిని ఎంపిక చేశారు వీరిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురిని ఎంపిక చేయగా, పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లకు చెందిన వేముల వెంకటేశ్వర్లు ఎంపిక చేశారు. మూసాధోరణి పద్ధతిలో పంటలు సాగు చేయకుండా విభిన్న పంటలను ఎంచుకుని సుమారు 18 ఎకరాల్లో అల్లం, ఉల్లి, డ్రాగన్ ఫ్రూట్, మహాగని, సరుగుడు, ఆయిల్ ఫామ్, వరి పంటలను సాగుచేసి, మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలిచిన వేముల వెంకటేశ్వర్లు ఈ పురస్కారానికి ఎంపిక అయ్యారు. సోమవారం ఢిల్లీలోని పూసలో జరిగిన కార్యక్రమంలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అధికారుల చేతుల మీదగా మెమోంటో అందుకున్నారు.జిల్లాలోని మొదటి ఆదర్శ రైతుగా ఎంపికైన వెంకటేశ్వర్లను పలువురు అభినందించారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ వారోత్సవం

**జగిత్యాల టౌన్, డిసెంబర్02ప్రజా జ్యోతి:**

జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో సోమవారంప్రపంచ పర్యవరణ పరిరక్షణవరోత్సవాన్నిపురస్కరించుకొని ఆ స్తానిక ఇంటిగ్రటేడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ లో సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ B సత్య ప్రసాద్ , అడిషనల్ కలెక్టర్లు బిఎస్ లత రెవెన్యూ .గౌతంరెడ్డి లోకల్ బాడీ జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు జిల్లా అధికారుల అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ వారోత్సవం గురించిన ప్రతిజ్ఞ చేయడం జరిగింది .మన పర్యావరణం, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన ప్రపంచం అవసరమని అర్థం చేసుకోవడం సకల జీవరాశుల శ్రేయస్సు కోసం, అవసరమైన చర్యలను అనుసరిస్తానని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిసస్తామని, పునర్వినియోగం, రీసైక్లింగ్ ను ప్రోత్సహిస్తూ, నీటిని జాగ్రత్తగా, పొదుపుగా వినియోగిస్తూ, ఎనర్జీ ఎఫిషియెన్సీ ఉప్పత్తులను వాడటం ద్వారా విద్యుత్ ని ఆదా చేస్తు,నడక, సైక్లింగ్,ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇస్తామని,ఇల్లు, తోటలలో హానికరమైన రసాయనాలను ఉపయోగించమని, పరిశుభ్రత కార్యక్రమాలు , చెట్లు నాటడం చర్యల ద్వారా పర్యావరణ ప్రచారాల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞా చేయడం జరిగింది.ఇదే విదంగా పాటశాలలు,కళాశాలల్లో ప్రభుత్వ కార్యలల్లో ప్రతిజ్ఞ చేయడం జరిగింది.



# కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన నీలగిరి వికాస్ రావు

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 2ప్రజా జ్యోతి:**




వరంగల్ జిల్లా నరసంపేట్ లో నిర్వహించినటువంటి కరాటే బెల్ టెస్ట్ కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన నీలగిరి వికాస్రావుసీనియర్ కరాటే ప్లేయర్ విశేష ప్రతిభను కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించడం జరిగినది .చీఫ్ ఎగ్జామినర్ రచ్చ శ్రీనుబాబు గారి చేతిలో మీదుగా తీసుకోవడం జరిగినది .బ్లాక్ బెల్ట్ సాగించిన వికాస్ రావుని జగిత్యాల Karate ప్రెసిడెంట్ పల్లెపు మొగిలి చైర్మన్ ఎం లింగయ్య తదితరులు అభినందనలు తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో కోచ్ ఆరుముల పవన్ ,గంగాధర్ ,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన విద్యార్థి నాయకులు

## సమస్యల తో సతమతమవుతున్న విద్యార్థులు

## బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల బాట...

**జమ్మికుంట,డిసెంబర్2,ప్రజాజ్యోతి:**



బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు తారక రామారావు, బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, హుజురాబద్ నియోజకవర్గ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్వి కో – ఆర్డినేటర్ల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యల తెలుసుకోవడానికి జమ్మికుంట పట్టణం లోని కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాల మైనారిటీ బాలికల పాఠశాల,సాంఘిక సంక్షేమ పాఠశాలను పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో సోమవారంహాస్టళ్లను సందర్శించారు.పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆకినల్లి శిరీష అక్కడున్న విద్యార్థినులతో సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ 2014 వ సంవత్సరంలో కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి గురుకులాల సంఖ్య అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి,మెరుగైన విద్యను గురుకుల విద్యార్థులకు అందించడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి గురుకుల విద్యార్థులకు అర కొర వసతులు కల్పిస్తూ పౌష్టిక ఆహారం అందించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు.ఇలా నాసి రకం ఆహారం ఇవ్వడం వలన ఇప్పటి వరకు 886 మంది అస్వస్థతకు గురి అయ్యారని 48 మంది చనిపోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తకుండా వ్యవహరిస్తున్నారని, కొన్ని పాఠశాలల్లో సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని నీటి కొరత ఉందని నెలలో చికెన్,మటన్ ఇవ్వాలి కానీ ఇవ్వడం లేదని,అలాగే ఉడకబెట్టిన కోడి గుడ్లను కూడా సరిగ్గా పిల్లలకు పెట్టడం లేదన్నారు.మరుగు దొడ్లు విద్యార్థుల సంఖ్యకు సరిపడ లేవని తెలిపారు. 5 నెలల నుండి పాఠశాల భవనాల యజమానులకు కిరాయిలు ఈ ప్రభుత్వం చెల్లించడం లేదని రెంటెడ్ భవనాల్లో కాకుండా పర్మినెంట్ భవనాలను ఏర్పాటు చేయాలని, ఇంత వరకు ఈ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, ఒక్క రివ్యూ మీటింగ్ కూడా నిర్వాహించకపోవడం సిగ్గు చేటని అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి, పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే హెల్ప్ లైన్ 8522044336 గల ఫోన్ నెంబరు కు ఫోన్ చేసి సమస్యలు తెలుపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు ఉమ్మగోని హరీష్ యాదవ్, పాతకాల అజయ్, గురుకుంట్ల ప్రవీణ్, ఎండి రెహమాన్,అఖిల్,8వ వార్డ్ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత,అకినపల్లి శిరీష,వార్డ్ అధ్యక్షులు ఎండి సలీం,పనికారి రమేష్,కొంటల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విరమణ ప్రకటించిన మాజీ శాసనమండలి సభ్యులు

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 02ప్రజా జ్యోతి**



హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాజీ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ "శ్రీనివాస్ రెడ్డి" వారి రాజకీయ జీవితానికి విరమణ ప్రకటించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు మరియు సిద్దిపేట శాసనసభ్యులు "టి. హరీష్ రావు" మాజీ మంత్రులు "జి.రాజేశం గౌడ్" "వి.శ్రీనివాస్ గౌడ్" "జగదీశ్వర్ రెడ్డి" మాజీ వక్ బోర్డ చైర్మన్ "మీరు యూసుఫ్ అలీ" బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రులు మాజీ శాసనసభ్యు లు మాజీ శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు , శాసనమండలి సభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

### ఎయిడ్స్ రహీత సమాజాన్ని నిర్మిద్దాం...




**జమ్మికుంట,డిసెంబర్02,ప్రజాజ్యోతి:**

డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ మొలుగు చందన ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మొలుగు చందన మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలనీ అన్నారు. హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలో రోగ నిరోధక శక్తిని తగ్గిస్తుందని అన్నారు. అసురక్షిత శృంగారం వలన, కలుషిత మైన రక్తం ఎక్కించడం వల్ల, కలుషిత సిరంజిలు, సూదులు వాడటం వల్ల ఈ వైరస్ ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుందని అన్నారు. మన భారత దేశంలో 5 వ స్థానంలో మన తెలంగాణ రాష్టం ఉందని అన్నారు. అన్ని పాఠశాలలో, జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎయిడ్స్ వ్యాధి గ్రాస్తులపై వివక్ష చూపరాధన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ మొలుగు చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, రత్న కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, అర్బన్ ఏఎన్ఎంలు అర్బన్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అస్తమించిన విద్యోదయ విద్యాసంస్థల అధినేత రామస్వామి

### ఎంపీపీగా జమ్మికుంట కి సేవలు అందించిన ఏబూసి

### విద్యావిధానం లో తన మార్క్ తో విద్యార్థుల్లో చెరగని ముద్ర



**జమ్మికుంట, డిసెంబర్ 2,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ విజోదయ విద్యాసంస్థల అధినేత ఏ బూసి రామస్వామి సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన ఏభుసి రామస్వామి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత నేత మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో టిడిపి పార్టీ నుండి జమ్మికుంట ఎంపీపీగా 1991 నుండి 1996 వరకు రాజకీయ నాయకుడు గా విధులు నిర్వహిస్తూ జమ్మికుంట కి సేవలందించారు... ఆరోజుల్లో ముద్దసాని దామోదర్ రెడ్డి కి నమ్మినబంటుగా రైట్ హాండ్ గా రామస్వామి ఉండేవారు. టిడిపి పా ర్టీలో క్రియేషన్ సభ్యునిగా ఉంటూ దామోదర్ రెడ్డికి ఆప్తుడి గా ఉండేవాడు .. అనంతరం 1993 సంవత్సరంలో విద్యోదయ విద్యాసంస్థలను ప్రారంభించి అంచలంచలుగా ఎదుగుతూ విద్య విధానంలో వచ్చే మార్పులకు అనుగుణం గా విద్యావిధానాన్ని సైతం ప్రవేశ పెట్టిన ఘనత రామస్వామికి దక్కుతుంది. తాను ప్రారంభించిన పాఠశాలలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు దేశ విదేశాలలో డాక్టర్లుగా ఇంజనీర్లుగా వివిధ శాఖలలో పలు హోదాలలో పనిచేస్తూ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 2013 సంవత్సరం నుండి అనారోగ్యానికి గురై గత ఆరు మాసాల నుండి తీవ్రమైన అస్వస్థతతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం ఆయన మృతి చెందారు. రామస్వామి మృతి పట్ల పట్టణంలోని పలువురు ప్రజాప్రతినిధులు విద్యాసంస్థల అధినేతలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## జాతీయా కాలుష్య నివారణ దినోత్సవ ప్రతిజ్ఞ


**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 2 ప్రజా జ్యోతి:**

జాతీయ కాలష్య నివారణ దినోత్సవం సందర్భముగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె.రాము ఆదేశాల మేరకు జిల్లా లోని అన్నీ ఉన్నాత పాటశాలల్లో పర్యవరణ పరిరక్షణలో భాగంగా ఉదయము ప్రార్థన సమయములో కాలుష్య నివారణ ప్రతిజ్ఞ కార్యక్రమము సోమవారము నిర్వహించి నారు.విద్యార్థులకు పర్యవరణ పొట్ల అవగాహన కల్పిస్తు భావితరాలకు మంచి ఆరోగ్యము,భవిష్యతు అందెట్లు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయలని ఒకే భావనతో ప్రజలలో కూడా పర్యవరణం పట్ల చైత న్యం తీసుకరావాలని అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమములో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

## మైత్రి ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రారంభోత్సవం

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 02 ప్రజా జ్యోతి:**

ట్రాన్స్ జెండర్ లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని వర్చువల్ గా సోమవారం ప్రారంభించారు.దీనిలో భాగంగా జగిత్యాల జిల్లాలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక క్లినిక్ ను జిల్లా అధికారులు ప్రారంభించారు. ఈ క్లినిక్ ల ద్వారా ఆరోగ్య /ఆరోగ్యేతర సేవలపై కౌన్సిలింగ్, లింగ ఆధారిత సేవలు,సాధారణ ఆరోగ్య సేవలు, లైంగికంగా సంక్రమించే వ్యాధులకు చికిత్స,సామాజిక అర్హత సేవలు,ఇతర క్లినిక్ / ల్యాబ్ సమాచారం సేవలను ట్రాన్స్ జెండర్లకు అందిస్తారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా. నరేష్, మాత శిశు ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్రాన్స్ జెండర్ లకు వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్ లపై ఎలాంటి వివక్ష లేకుండా వారు సమాజంలో అన్ని అభివృద్ధి ఫలాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు. ట్రాన్సె జెండర్ లకు ప్రభుత్వ ఆర్థిక పునరావాస పథకం కింద నాన్ బ్యాంక్ లింకేజి కింద 100 శాతం సబ్సిడీ కింద 50,000 రూపాయలు మరియు బ్యాంక్ లింకేజి ద్వారా 80% సబ్సిడీతో 1 లక్ష రూపాయలు మరియ 70% సబ్సిడీతో 2 లక్షల రూపాయలు అందింటచడం జరుగుతుందని చెప్పారు. స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పిస్తారు. ట్రాన్స్ జెండర్ లకు ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్: 155326 సంప్రదించగలరు




## స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట,డిసెంబర్02,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.మినీకొమురవెల్లిగా పేరుగాంచినజమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలకు హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దుబ్బ మల్లిఖార్జున స్వామి జాతరలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆలయ అధికారులు పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణ మోత్సవ కార్యక్రమంలో పెద్దపట్నంలో పాల్గొని భక్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోల్నేని సత్యనారాయణ రావు, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పోడేటి రామస్వామి, మల్లికార్జున్, పర్లపల్లి రమేష్, ఆలయ అధికారులు పూజారులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.



## దుబ్బమల్లన్న స్వామి జాతరలో మొక్కులు చెల్లించిన వొడితల ప్రణవ్

### దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### వైభవంగా పెద్దపట్నం,కళ్యాణ కార్యక్రమాలు

### ఘనంగా స్వాగతం పలికిన అధికారులు,నాయకులు

**జమ్మికుంట, డిసెంబర్02,ప్రజాజ్యోతి :**

అత్యంత మహిమ కలిగిన, భక్తుల కోరిన కోర్కెలు తీర్చే,మినీ కొమరవెల్లిగా పేరుగాంచిన దుబ్బ మల్లన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో గల దుబ్బ మల్లన్న ఆలయంలో జరిగే పెద్దపట్నం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని త్వరలోనే ఆలయ కమిటీలు నియమించి దేవాలయల అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తామని అన్నారు.ఇటీవల వేములవాడకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు.కాగా అని ఆలయంలో వేసిన పెద్దపట్నం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుపేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ

### మానవత్వం చాటిన సునీల్ కు ఘనంగా సన్మానం

**జమ్మికుంట, డిసెంబర్02,ప్రజాజ్యోతి :**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ ప్రాంతంలో నివాసం అంటున్న నిరుపేద వృద్ధులు వితంతువులకు చలి వణికిస్తున్న సమయంలో కన్న వారే పట్టించుకోని జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ సోమవారం 10 కుటుంబాలకు 10 వేలు విలువ చేసే దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ సునీల్ మానవత్వంతో గత 25 సంవత్సరాల నుండి జమ్మికుంట ప్రాంతంలో ఉన్నటువంటి ఎందరో నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు విద్య వ్యాపారంగా కాకుండా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారని, తమ విద్యాసంస్థలు చదివినటువంటి నిరుపేద విద్యార్థిని విద్యార్థులు ఇంజనీర్లు డాక్టర్లు లాయర్లు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మేధావులు అయ్యారని తెలిపారు...నాటి నుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేసి వందలాది కుటుంబాలకు చేయూతను అందించడంలో ముందు వరుసలో ఉన్నాడని అభివర్ణించాడు...ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకొని నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు.మారుతి నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి కాగితాలు ఇనుప సామాన్లు ఏరుకుని జీవించే నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి పక్కా ఇండ్లు, కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సునీల్ శాలువాతో సత్కరించి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

